ప్రజాశక్తి
శుక్రవారం 2 డిసెంబర్ 2022
5
అనంతపురం

మహాసభల పోస్టర్లను విడుదల చేస్తున్న వ్యకాసం నాయకులు

వ్యకాసం రాష్ట్ర మహాసభల పోస్టర్లు విడుదల

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం 29వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను గురువారం స్థానిక గణేనాయక్ భవన్‌లో ఆ సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యకాసం జిల్లా గౌరవాధ్యక్షురాలు వి.సావిత్రి, అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణమూర్తి, సూరి మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు ఈ నెల 8, 9, 10వ తేదీల్లో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో జరుగుతాయన్నారు. మహాసభలకు కేంద్ర కమిటీ సభ్యురాలు బందాకరత్, ఆల్ ఇండియా అధ్యక్ష, కార్యదర్శులు బి.వెంకట్ విజయ రాఘవన్ హాజరవుతారన్నారు. ఉపాధి హామీచట్టం సమర్థవంతంగా అమలు చేసి, 200 రోజులు పనులు కల్పించి, రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలనే అంశాలను మహాసభల్లో చర్చించనున్నట్లు చెప్పారు. భూమిలేని ప్రతి కుటుంబానికీ మూడు ఎకరాలు సాగు భూమి ఇవ్వాలన్నారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల ప్రకారం కూలి రేట్లు పెంచాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాలు నిత్యావసర సరుకులు ఇవ్వాలన్నారు. బడుగు, బలహీన వర్గాలకు వ్యవసాయ కార్మికులకు స్థానిక సమస్యలు పరిష్కారం కోసం మహాసభల్లో చర్చించి తీర్మానాలు చేయబోతున్నారన్నారు. ఇందులో వ్యవసాయ కార్మికులు, కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యకాసం నాయకులు వెంకటేశు, వలీ, వెంకటనారాయణ పాల్గొన్నారు.

రవాణా రంగం కుదేలు

- నెలకు ఒకే ఒక్క బాడుగ
- నెట్టుకొచ్చేదెట్టా అంటున్న లారీ యజమానులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అధిక వర్షాలు, ఆర్థిక మాంద్యం ప్రభావం కలగలసి రవాణా రంగాన్ని కుదేలు చేస్తోంది. ఫైనాన్స్‌లో రుణాలు తీసుకుని వాహనాలు పెట్టుకుని జీవనం సాగిస్తున్న లారీ యజమానులకు తిప్పలు తప్పడం లేదు. నెలకు ఒక్క బాడుగ దొరకడం కూడా గగనమైపోతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటికితోడు చిన్నచిన్న వాటికి పడుతున్న భారీ జరిమానాలు మరింత కుంగదీస్తున్నాయన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఈనెల 15వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు లారీ యజమానులు సిద్ధమవుతున్నారు.

తగ్గిన బాడుగలు

అనంతపురం జిల్లా పరిధిలోని అనంతపురం నగరంలోని బైపాస్‌లోనున్న అనంతపురం హెవీ లారీ అసోసియేషన్ పరిధిలో సుమారు వెయ్యి లారీలున్నాయి. ఇక్కడి నుంచి గతంలో రోజుకు 40 నుంచి 60 లారీలు బాడుగ నిమిత్తం బయటకెళ్లేవి. ప్రధానంగా టమోటా అనంతపురం నుంచి ఢిల్లీ మార్కెట్‌కు వెళ్లేది. ఈ సంవత్సరం అధిక వర్షాలతో పంట సరిగా రాలేదు. దీంతో ఇక్కడి నుంచి బయటకు టమోటా వెళ్లటం కూడా తగ్గింది. ప్రస్తుతం రోజుకు రెండు నుంచి గరిష్టంగా పదిలోపే ఉంటున్నాయని ఆ సంఘం అధ్యక్షులు నీలకంఠం తెలిపారు. ఎక్కువ డిమాండ్ లేకపోవడంతో లారీ బాడుగలు కూడా గతంలో రూ.1.60 లక్షలుండేది. ఇప్పుడు లక్ష రూపాయలకే పోవాల్సి వస్తోందని ఆయన తెలిపారు. అది కూడా మూడు రోజుల్లోపు ఢిల్లీ మార్కెట్‌కు చేరకుంటే రూ.40 వేల వరకు బాడుగలో కోత పడుతుందని కార్యదర్శి రిజ్వాన్ తెలిపారు. మొత్తంగా గడిచిన నెల రోజులుగా పూర్తిగా లారీలకు బాడుగలుండటం లేదు. దీంతో నెలవారీగా చెల్లించాల్సిన వాహనాల ఫైనాన్స్‌లు చెల్లించలేని పరిస్థితుల్లో లారీ యజమానులు పడ్డారని తెలిపారు.

వాహనం బొలేరో... నెంబర్ లారీది... ఫైనూ లారీకే

వాహనం బొలేరో అయితే ఫైన్ లారీకి వేయడం గమనార్హం. ఎపి02టిహెచ్2999 వాహనం లారీది. కాగా ఈ లారీని యజమాని డి.రామాంజులరెడ్డి ఇటీవలనే కర్నాటకు అమ్మేశారు. ఈ వాహనం అక్కడికి ట్రాన్స్‌ఫర్ కూడా అయ్యింది. అయితే ఈ వాహనానికి జరిమానా విధించినట్టు రామాంజులరెడ్డికి మొబైల్‌ఫోన్‌లో మెసేజ్ వచ్చింది. ఇదేమిటని వచ్చిన మేసేజ్ లింకును ఓపెన్ చేసి చూస్తే ఆ వాహనం బొలేరో పికప్‌గా ఫొటో చూపుతుండట గమనార్హం. జరిమానా వేసే అధికారులు కనీసం ఆ వాహనం నెంబరు ఏదానిదన్న తనఖీ కూడా చేయకుండానే జరిమానా విధించడం గమనార్హం.

ప్రభుత్వం వైపు నుంచి బాదుడు

అసలే ఇబ్బందులు ఎదుర్కొంటున్న లారీ యజమానులపై ప్రభుత్వ బాదుడు మరింత అదనంగా మారిందన్న ఆందోళన లారీ యజమానుల నుంచి ఉంది. ఒక్క రోజు పన్ను చెల్లించలేకపోయినా మూడు రెట్లు జరిమానాతో త్రైమాసిక పన్ను కట్టాల్సి వస్తోంది. ఇక ఎత్తులోగాని, టన్నేజీలోగానీ ఏ కొంచెం అధికంగానున్న పన్ను ఇతర రాష్ట్రాల్లో రూ.1500 ఉంటే ఇక్కడ ఏకంగా రూ.20వేల వరకు జరిమానా ఉంది. ఇక గ్రీన్ ట్యాక్సును రూ.200 నుంచి రూ20 వేలకు ప్రభుత్వం పెంచేసింది.

భారాలను తగ్గించాలి

ప్రభుత్వం లారీ యజమానులపై భారాలు మోపకూడదు. ఇప్పటికే గ్రీన్ ట్యాక్సు పేరుతో భారీగా పెంచారు. మరోమారు పన్ను పెంచే ఆలోచన ప్రభుత్వం చేపడుతోంది. రవాణా రంగం తీవ్రమైన సంక్షోభంలోనున్న సమయంలో రాయితీలివ్వాల్సింది పోయి భారాలువేయడం సరికాదు. గ్రీన్ ట్యాక్సును వెంటనే తగ్గించాలి.

నీలకంఠం, అనంతపురం
హెవీ లారీ ఓనర్స్ అసోషియేషన్ అధ్యక్షులు.

జెఎన్‌టియులో బోధనేతర సిబ్బంది

బదిలీలకు శ్రీకారం

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు విశ్వవిద్యాలయం పరిపాలన సౌలభ్యం కోసం ఉపకులపతి రంగజనార్ధన భోధనేతర సిబ్బంది బదిలీలకు గురువారం శ్రీకారం చుట్టారు. ఉపకులపతి ఆదేశాల మేరకు వర్శిటీ రిజిస్ట్రార్ సి.శశిధర్ ఉత్తర్వులు జారీచేశారు. అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల డిప్యూటీ రిజిస్ట్రార్ ఎస్.రంగానాయక్‌ను వర్శిటీ పరీక్షల విభాగంకు అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల నుంచి బదిలీ చేశారు. వర్శిటీ పరిపాలన విభాగం డిప్యూటీ రిజిస్ట్రార్ బి.దుర్గాప్రసాద్‌ను అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలకు బదిలీ చేశారు. వర్శిటీ అకౌంట్స్ విభాగం డిప్యూటీ రిజిస్ట్రార్ ఎన్.మధుసూదన్ రెడ్డిని వర్సిటీ ఎస్టాబ్లిష్ సెక్షన్‌కు బదిలీ చేశారు. ఓటిపీఆర్‌ఐ అసిస్టెంట్ రిజిస్ట్రార్ జి.లింగప్పను జెఎన్‌టియు పులివెందుల ఇంజినీరింగ్ కళాశాలకు బదిలీ చేశారు. ఓటిపీఆర్‌ఐ కళాశాలకు అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా ఏ.ప్రభాకర్‌ను బదిలీ చేశారు. అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎస్.నాగభూషణంను వర్శిటీ అకౌంట్ సెక్షన్‌కు బదిలీ చేశారు. కలికిరి ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.మురళీమోహన్‌ను వర్శిటీ ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్‌కు బదిలీ చేశారు. అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.అబ్దుల్ ఖాదర్‌ను కలికిరి ఇంజినీరింగ్ కళాశాలకు బదిలీ చేశారు. వర్శిటీ పరీక్షల విభాగం అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.నూర్‌మహమ్మద్‌ను అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలకు బదిలీ చేశారు.

ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

కార్మికుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేస్తే సహించం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా అందే సంక్షేమ పథకాలు కోతలు విధించి నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం వ్యవహరిస్తే సహించేది లేదని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామని భవన నిర్మాణ రంగం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రామాంజినేయులు, నగర కార్యదర్శి వెంకటనారాయణ డిమాండ్ చేశారు. గురువారం ఆర్‌డిఒ మదుసూధన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు నుంచి వైఎస్‌ఆర్ బీమాకు మళ్లించిన నిధులు రూ.830 కోట్లు బోర్డుకు జమ చేయాలన్నారు. కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల యూనియన్ నాయకులు నాగభూషణం, సూర్యనారాయణ, కేశవ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగునకు ప్రాధాన్యత

నగర మేయర్ మొహమ్మద్ వసీం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగరంలో పారిశుధ్యం మెరుగునకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని 44వ డివిజన్ పరిధిలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ, సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్యతో కలిసి గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి డివిజన్ పరిధిలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఇప్పటికే అన్ని ప్రధాన రహదారులను అభివృద్ధి చేశాన్నారు. అన్ని డివిజన్లలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. డ్రైనేజీలు, రోడ్లు అభివృద్ధి చేసి పారిశుధ్య సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి సుధ, ఇషాక్, చంద్రమౌళి, సైపులాబేగ్, నాయకులు మధు, ఖాజా, ఎస్ఈ నాగమోహన్, డీఈ రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఏఈ శంకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న మేయర్ వసీం

రహస్య సమావేశాలు ఎందుకు..?

- ఆర్‌జెడిని నిలదీసిన విద్యార్థి సంఘాలు
- ఎస్ఎస్‌బిఎన్ అక్రమాలపై నిగ్గు తేల్చాలి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో విద్యార్థుల స్కాలర్‌షిప్ తదితర నిధులు పక్కదారి మళ్లింపు, విద్యార్థుల తొలగింపులపై తీసుకున్న చర్యలపై రహస్య సమావేశాలు, చర్చలు ఎందుకంటూ విద్యార్థి సంఘం నాయకులు ఆర్‌జెడిని నిలదీశాలరు. విద్యాశాఖ రీజనల్ డైరెక్టర్ నాగలింగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్ఎస్‌బిఎన్ కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కళాశాల యాజమాన్యంపై ఎఫ్‌ఐఆర్ నమోదు అయిన నేపథ్యంలో రహస్యంగా సమావేశం నిర్వహించడంపై సందేహాలు వ్యక్తమయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్రయాదవ్, బీసీ, ఎస్సీ, ఎస్సీ, మైనార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిసి.సురేష్ తదితరులు కళాశాల వద్దకు చేరుకుని ఆర్‌జెడితో మాట్లాడారు. కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు సందీప్‌రెడ్డి, అశోక్‌కుమార్‌లు మోకాళ్ల మీద కూర్చొని తమకు చదువుకునే అవకాశం కల్పించాలని ఆర్‌జెడికి వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆర్‌జెడి దాటవేత ధోరణి వ్యక్తం చేయడంతో విద్యార్థులకు న్యాయం చేయాలని సమావేశం జరుగుతున్న గది వద్దే గంటన్నర పాటు బైటాయించి నిరసన తెలిపారు. కళాశాల యాజమాన్యానికి ఆర్‌జెడి సహకరిస్తున్నట్లు ఉందని నాయకులు అనుమానం వ్యక్తం చేశారు. ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో జరిగిన అక్రమాలపై విచారణ ఎంత వరకు వచ్చిందంటూ ఆర్‌జెడిని విద్యార్థి నేతలు ప్రశ్నించారు. గత కమిటీ సభ్యులు విఠల్, జయచంద్రచౌదరి ఫిర్యాదులపై విచారణ జరుపుతున్నామంటూ ఆర్‌జెడి సమాధానం ఇచ్చారు. విచారణ నిమిత్తం వచ్చి ఉంటే ప్రిన్సిపాల్‌తో సహా అందరితో సమావేశం కావాల్సి ఉండగా కేవలం సిబ్బందితో సమావేశం నిర్వహించడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లో జరిగిన అక్రమాలను బైటపెట్టి విద్యార్థులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్‌ఐ నాయకులు సంపత్, అజయ్, నవీన్, రంజిత్, అనిల్, సూర్య, హరి, భగవాన్ పాల్గొన్నారు.

ఆర్‌జెడికి వినతిపత్రం ఇస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

పాలకుల వైఫల్యాలపై సమిష్టిగా పోరాడుదాం

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయదుర్గం

వైసీపీ నాయకుల అవినీతి, అక్రమాలను ఎక్కడికక్కడ ఎండగట్టడానికి టీడీపీ నాయకులు సిద్ధం కావాలని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వార్డు ఇంఛార్జిల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దుర్మార్గమైన పాలనలో అవినీతిపరులు, దళారులు రాజ్యమేలుతున్నారన్నారు. సామాన్య ప్రజలకు, మహిళలకు రక్షణ లేకుండాపోయిందన్నారు. వైసీపీ నాయకులకు, ప్రజాప్రతినిధులకు ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం లేకపోవడం దురదృష్టకరన్నారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో చేసిన శపథం నెరవర్చడానికి ప్రతి ఒక్కరు ఐక్యమత్యంగా పనిచేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం వైసీపీ నాయకులు అనేక కుట్రలు, కుతంత్రాలు చేస్తారన్నారు. వారి దౌర్జన్యాలు ఎదుర్కోడానికి ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేయాలన్నారు. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి నేతృత్వంలో వైసీపీ నాయకులు సహజ వనరులను యథేచ్ఛగా దోచుకొంటున్నారని ఆరోపించారు. ఇసుక, మట్టినే కాకుండా సరికొత్త అవతారం ఎత్తి అక్రమంగా డీజిల్‌ను సరఫరా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మూడున్నరేళ్లలో ఎమ్మెల్యే కాపు అభివృద్ధి మరచి అక్రమ సంపాదన కోసం అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నాడన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే కాపు అవినీతి, అక్రమాలను బట్టబయలు చేస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, కౌన్సిలర్ ప్రశాంతి, వార్డు ఇంఛార్జిలు వెంకటేశులు, పురుషోత్తం, భారతి, జ్యోతి, ఇనాయత్, బీగ వేణు, కరెన్న, శంకర్, ఎల్లప్ప, పైత రామాంజి, మధు, నాగరాజు, రవి, రాజశేఖర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

మహిళలపై లైంగిక వేధింపుల నియంత్రణ అందరి బాధ్యత

గుత్తి : మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, అఘాయిత్యాలు అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఏపీ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ షేక్ రుకియా బేగం, ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి పేర్కొన్నారు. పట్టణంలోని ఐసిడిఎస్ గుత్తి ప్రాజెక్టు కార్యాలయంలో గురువారం సిడిపిఒ ఆగిశం నాగమణి అధ్యక్షతన మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ బాలికలు, యువతులు, మహిళల పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. ప్రస్తుత సమాజంలో బాలికలు, యువతులు, మహిళలు అఘాయిత్యాలకు గురవడం బాధాకరమన్నారు. ప్రతి ఒక్కరూ దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఆపద సమయంలో 1098, 181, 100 లకు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీవో ఢిల్లేశ్వరి, ఓఎస్‌సీ మేనేజర్ శాంతామణి, డివి లీగల్ కౌన్సిలర్ నర్మద, యూనిసెఫ్ జిల్లా కోఆర్డినేటర్ నాగేంద్ర, పానల్ అడ్వకేట్లు గంగాధర్ కుమార్, రవీంద్రబాబు, ఏపీఎం మల్లికార్జున, డాక్టర్ సంధ్య, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ బాలాజీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులకు వయోపరిమితి పెంచాలి

ప్రజాశక్తి- అనంపురం కలెక్టరేట్

విలేకరులతో మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించి అభ్యర్థుల వయోపరిమితి పెంపుదల చేయాలని, పోస్టుల సంఖ్య పెంచి, పరీక్ష సమయం గడువును పెంచాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పోలీసు నోటిఫికేషన్‌లో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల సంఖ్యను పెంచాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి సంవత్సరం 6700 ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచారని, మూడు సంవత్సరాలకు 20,100 పోస్టులు విడుదల చేయాల్సి ఉందన్నారు. ఆ మేరకు ఉద్యోగాలు భర్తీ చేయకుండా మాట తప్పారని విమర్శించారు. ఐదేళ్లలో నోటిఫికేషన్ వస్తుందని ఎదురు చూసిన అభ్యర్థులకు వయోపరిమితి లేకపోవడంతో అన్యాయానిక గురవుతున్నారని తెలిపారు. పరీక్ష సమయాన్ని కనీసం 3 నెలలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చరణ్, వంశీ పాల్గొన్నారు.

మేయర్‌ను సన్మానించిన గార్బేజ్ కార్మికులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతిని సిఐటియు అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎటిఎం నాగరాజు, నాగభూషణ మాట్లాడుతూ.. నగరంలో 25 సంవత్సరాలుగా గార్బేజ్ కార్మికులు ఇంటింటి నుంచి చెత్త సేకరిస్తూ వారిచ్చే రూ.10, రూ.20 డబ్బులతో కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. యూనియన్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసిన అనంతరం గార్బేజ్ కార్మికులకు నగరపాలక సంస్థ తరపున కాలువల్లో పూడికతీత ఉపాధిని కల్పించారన్నారు. గురువారం వారికి మొదటి వేతనం అందజేయడంతో హర్షం వ్యక్తం చేశారు. మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, సెక్రటరీ సంఘం శ్రీనివాసులు, ఎంహెచ్ఒ గంగాధర్‌రెడ్డి లను ఆహ్వానించి వారికి శాలువలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లప్ప, కౌన్సిల్ సభ్యులు, కార్పొరేటర్లు, గార్బేజ్ కార్మికులు పాల్గొన్నారు.

ఓట్ల తిరస్కరణపై విచారణ జరుపుతాం

ప్రజాశక్తి-అనంతపురం

పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓట్ల నమోదులో అకారణంగా ఓట్లను తిరస్కరించి ఉంటే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ నాగలక్ష్మి టీడీపీ నేతలకు హామీ ఇచ్చారు. గురువారం టిడిపి నేతలు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యుడు అలం నరసానాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ఃచౌదరి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్.రాజు, రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ కలెక్టర్‌ను కలిసి ఓట్ల తిరస్కరణపై ఫిర్యాదు చేశారు. మూడు ఉమ్మడి జిల్లాల్లో దాదాపు 70 వేల ఓట్లు తిరస్కరించారని తెలిపారు. ఒక్క అనంతపురం టౌన్‌లోనే 8351, కర్నూల్ జిల్లా కల్లూరు మండలంలో 5816, కర్నూల్ పట్టణంలో 2746, కడప టౌన్‌లో 3767, కూడేరు మండలంలో 494 ఇలా ప్రతి చోటా వేల సంఖ్యలో ఓట్లను తిరస్కరించారని ఆధారాలతో సహా వివరించారు. ఓట్లను తిరస్కరించి ఉంటే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు.

పోక్సో చట్టంపై విద్యార్థినులకు అవగాహన

ఆత్మకూరు : ఆత్మకూరు ఆర్‌డిటి పాఠశాలలో ఎటిఎం మదన్ ఆధ్వర్యంలో పోక్సో చట్టంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామంలో లింగ వివక్షకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. జరిగింది. గృహహింస చట్టం, పోక్సో చట్టం, బాల్యవివాహాల చట్టం, పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేదింపులు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీసీ వెంకట నారాయణ, మహిళా పోలీసు షబానా, గ్రామ సంఘం లీడర్లు పుల్లమ్మ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఎంపిపి హేమలత

బీసీ హాస్టల్ తనిఖీ

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌ను ఎంపీపీ సుబ్బర హేమలత, సర్పంచి వరలక్ష్మి గురువారం తనిఖీ చేశారు. హాస్టల్లో భోజనం సక్రమంగా ఉందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో డైనింగ్ హాల్ లేదని, బాత్‌రూములు సక్రమంగా లేవని, మంచినీటి సౌకర్యం కల్పించాలని విద్యార్థులు ఎంపిపి దృష్టికి తీసుకెళ్లారు. నాడు నేడు కింద హాస్టల్ భవన నిర్మాణానికి ఆమోదం లభించిందని త్వరలోనే భవనం నిర్మిస్తామన్నారు. హాస్టల్లో సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

NAME VERIFICATION

KALYANDURG RAHMAT BEGUM @ KALYANDURG RAHAMAT BEE W/o KALYANDURG GHOUSE PEERAN aged 59 Years, I Further Submit that the two names are one and the name belong to me only. Address # 6-2-672, Ram Nagar, Anantapur-515001. If any one have objection contact : C. GAFFOOR, Advocate Notary, Govt. of AP, D.No.19-3-194, Rani Nagar, Anantapur Cell : 9440944670

CHANGE OF NAME

ALISHARE ZAMEER AHMED S/0 ALISHARE MASTHAN VALI , (Residing at D.No. 24-334 A , GOUSULWARA STREET, OLD TOWN , NEAR BUDDAPPA SCHOOL , ANANTAPUR-515001. (A.P.) hereby states that my name & father name is mentioned Wropgly and printed in (PASSPORT NO. J0235715) as ALISHER ZAMEER AHMED, S/0 ALISHER MASTHAN VALI instead of ALISHARE ZAMEER AHMED S/0 ALISHARE MASTHAN VALI Henceforth I am being known and called as ALISHARE ZAMEER AHMED S/0 ALISHARE MASTHAN VALI* for all purposes.

In the court of the prl. Senior Civil Judge : Ananthapuramu
E.P.No:79/2019 inO.S.No: 537/2012
Between:
M.Ramakrishnaiah S/o Sreeramulu, D.No:5-30, Bhairava nagar, Ananthapuramu. ...Petitioner/D.Hr
And
M.Krishnaveni ...Respondants/J.Dr
Notice to J.Dr
To: M.Krishnaveni w/o J.Srikanth, D.No:11/471, Obuladeva nagar, Ananthapuramu.
పై నెంబరు కేసులో J.Dr అయిన మీ హాజరు నిమిత్తం 13-12-2022వ తేదీ ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానము చేయుదురు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
D.SHAFIULLA , ADVOCATE FOR D.Hr ANANTHAPURAMU.CELL:9700019711.

In the court of the prl. District Judge : Ananthapuramu
A.S.No: 32/2022
Between:
smt.Jute Yellamma ...Appellant
And
Komme Chandrayudu & others ...Respondants
Notice to Respondant No:2
R2: Komme Kesanna S/o Late K.Pakkerappa, R/at D.No.1-4, B.C.Colony, Chabala Village, Vajrakarur Mandal, Ananthapur Dist.
పై నెంబరు అప్పీలులో 2వ రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు 12-12-2022 తేదీ ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ, వకీలు ద్వారా గాని పై కోర్టులోహాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానము చేయుదురు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.SURESH KUMAR , ADVOCATE, ANANTHAPURAMU.CELL:9440204098.

In the court of the prl. District Judge : Ananthapuramu
A.S.No: 23/2022
Between:
Erikala Govindu ...Appellant/Defendant No:2
And
Mopuru Ramanjaneyulu & others ...Respondants/Plaintiff 1,2 ...Defendant 1 and 3
Notice to Respondant No:4
R4: Chakali Raju S/o Hanumaiah, Dhobi Behind Governament Hospital, Rayadurgam, Ananthapur Dist.
పై నెంబరు అప్పీలులో రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు 15-12-2022 తేదీ ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ, వకీలు ద్వారా గాని పై కోర్టులోహాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానము చేయుదురు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.SURESH KUMAR , ADVOCATE, ANANTHAPURAMU.CELL:9440204098.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
O.S. No. 111 / 2010
ఒంటెద్దు సాంబిరెడ్డి వగైరాలు ...వాదులు
మరియు
కందిమళ్ళ వెంకట్రావు వగైరాలు ...ప్రతివాదులు
టు:
D-5:మండలి రాజేష్, S/o.వెంకటేశ్వరరావు, డోర్.నెం. 61-8/4-12, కోటినగర్, కృష్ణ లంక, 4వ లైను, పోలీస్ కాలనీ, విజయవాడ సిటీ, కృష్ణాజిల్లా.
D-8:గడ్డం ప్రభాకర్, S/o.వెంకటరావు, మూసపేట, పవర్‌నగర్, అమీర్‌పేట, కె.వి.ఆర్.వెంకటేశ్వర ఆర్కేడ్, ఫ్లాట్‌నెం.203, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
D-9:కొయ్య సుకృతరావు, S/o.లేటు పురుషోత్తం, R/o.8- 283 -4, పటేల్‌రోడ్డు, గుల్జార్ పేట, అనంతపురం, అనంతపురం జిల్లా.
D-10:శౌంరి వేణు, S/o.కోటేశ్వరరావు, R/o.19/208-2, బేత వోలు, గుడివాడ, కృష్ణాజిల్లా.
D-11:పోక శ్రీనివాసులు, S/o.తిరుపతయ్య, R/o.54-19-23ఎ, యల్.ఐ.సి.కాలనీ, విజయ వాడ, కృష్ణా జిల్లా.
పైనెంబరు దావాలో ప్రతివాదులైన మీకు సమన్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్‌ద్వారా తెలియ జేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన ప్రతివాదులు ది.14-12-2022న ఉ॥గం॥10-30ని॥లకు పైకోర్టు వారి ఎదుట హాజరై తమకుగల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 14-12-2022.
బి. సాంబశివరావు
వాదులు తరపు అడ్వకేట్, గుంటూరు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలు

సిఐటియు నాయకులు జగన్, ఉమా గౌడ్

ప్రజాశక్తి-తాడిపత్రి

తాడిపత్రి మునిసిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలను 14 రోజులు లోపు పరిష్కరించకపోతే దశలవారీ పోరాటాలకు వెనుకాడబోమని సిఐటియు నాయకులు జగన్, ఉమా గౌడ్ స్పష్టం చేశారు. గురువారం యూనియన్ అధ్యక్షుడు పొన్నూరప్ప అధ్యక్షతన పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ మెంబర్ జగన్మోహన్‌రెడ్డి, ఉమా గౌడ్ మాట్లాడుతూ తొలగించిన 60 ఏళ్లు నిండిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలని, పర్మినెంట్ కార్మికులకు రెండు సంవత్సరాల సరెండర్ లీవులు అమలుచేయాలని, యూనిఫామ్, కుట్టుకూలి ఇవ్వాలని, మరణించిన కార్మిక కుటుంబంలో ఒకరిని విధుల్లోకి తీసుకోవాలని, తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలో ఏడు వాటర్ ట్యాంకుల వద్ద ఒకే ఒక కార్మికుడు పనిచేస్తున్నారని ఇద్దరు కార్మికులను నియమించాలని, పెరిగిన జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియాకు అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు హనుమంతరెడ్డి, అంజి, నరసింహమూర్తి, రామయ్య, ఫకృద్దీన్, కార్మికులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

భవన నిర్మాణ కార్మికుల నిరసన

వినతిపత్రం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును తొలగించే విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని భవన నిర్మాణ కార్మికులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం నిరసన తెలిపారు. డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఉమా గౌడ్ మాట్లాడుతూ..1996లో కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును, సంక్షేమ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. నైపుణ్యం అవసరం లేని పనికావడంతో పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన అల్పాదాయ వర్గాలకు చెందిన వారు అనేక మంది భవన నిర్మాణరంగంలో పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ద్వారా రావలసిన క్లైములు సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. వైఎస్సార్ బీమా పథకం అమలుకు ఇన్సూరెన్స్ కంపెనీలకు రూ.830 కోట్లు వెల్ఫేర్ బోర్డు నుండి కాజేసిందన్నారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రూ.450 కోట్లు దారి మళ్లించి ఇప్పుడు వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు అందే నిధులన్నీ ఆపివేసి మిగులు నిధులు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. కార్మికుల సంక్షేమ బోర్డును తొలగించే విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సభ్యులు రామకృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి వెంకట్, హనుమంతరెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, బాబు, భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న వాలంటీర్

వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న వాలంటీర్ అంజి

ప్రజాశక్తి-ఉరవకొండ

కర్నాటక రాష్ట్రంలో వైద్య చికిత్స పొందుతున్న, అక్కడే వృద్ధాశ్రమంలో ఉన్న ఇద్దరు లబ్ధిదారులకు పింఛను అందజేసి ఓ వాలంటీర్ మానవత్వం చాటుకున్నాడు. విడపనకల్లు మండలం గాజుల మల్లాపురం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ అనే మహిళ కర్నాటక రాష్ట్రం బళ్లారి జిల్లా సంగణకల్లు పట్టణంలో వైద్య చికిత్స పొందుతోంది. గ్రామానికి చెందిన మరో వృద్ధురాలు ఎం.వీరమ్మ సంగణకల్లు పట్టణంలోని కృష్ణ సన్నిధి వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతోంది. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ గ్రామ కన్వీనర్ శంకర్ గౌడ్ సహకారంతో వాలంటీర్ అంజి కర్నాటకలోని సంగణకల్లు వెళ్లి లబ్ధిదారులకు నవంబర్ నెల పింఛను అందజేశారు. గ్రామస్తులు వాలంటీర్ సేవలను కొనియాడారు.

పింఛన్ సొమ్ము ఇంటి పన్నుకు జమ

పుట్లూరు : గ్రామ వాలంటీర్ పింఛన్ సొమ్మును ఇంటిపన్నుకు జమచేసుకున్న సంఘటన పుట్లూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పుట్లూరు మండల కేంద్రానికి చెందిన రాముడుకు ప్రతి నెలా ప్రభుత్వం వృద్ధాప్య పింఛను అందిస్తోంది. అయితే గ్రామ వాలంటీర్ శ్రీదేవి ఈనెల పింఛనులో కోత విధించింది. దీనిపై ప్రశ్నిస్తే పింఛన్ సొమ్ములోనే ఇంటి పన్నును జమ చేసుకుని మిగిలిన డబ్బు పంపిణీ చేశామని చెప్పింది. విషయాన్ని ఎంపిడిఒ యోగానందరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా పింఛన్ సొమ్ములో కోత విధించి ఇంటి పన్నుకు జమచేసుకోకూడదని చెప్పడం గమనార్హం.

అభివృద్ధి పనుల వేగవంతానికి చర్యలు

మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉరవకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు పట్టణంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకుంటున్నామని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాల్లో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం ఒక్కో సచివాలయానికి రూ.20 లక్షలు చొప్పున మంజూరు చేసిందన్నారు. ఆ నిధులతో సచివాలయం-1 పరిధిలోని 4వ వార్డు మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద సర్పంచి లలిత, ఉప సర్పంచి వన్నప్ప, జెడ్పిటిసి పార్వతమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, పట్టణ అధ్యక్షుడు బ్యాంక్ ఓబులేసు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి కల్వర్టు, డ్రెయినేజీలు, ఇతర అభివృద్ధి పనులకు విశ్వేశ్వరరెడ్డి గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకూ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజల కనీస అవసరాలు తీర్చడమే అన్నారు. గడప గడపకూ కార్యక్రమంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి సచివాలయానికి రూ.20 లక్షలు మంజూరు చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, ఉరవకొండ, విడపనకల్లు పిఎసిఎస్ ఛైర్మన్లు వడ్ల షేక్షావలి, శ్రీరాములు, వైసిపి నాయకులు ఒబన్న, ఏసీ ఎర్రిస్వామి, ఎంపిటిసి ఈడిగ ప్రసాద్, వార్డు సభ్యులు ఓబులమ్మ, పద్మావతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం

గుత్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గుత్తి

ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల న్యాయ సేవా సమితి అధ్యక్షులు, జిల్లా ఆరవ అదనపు న్యాయమూర్తి జి.కబర్ది పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుత్తిలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నుంచి గాంధీ చౌక్ వరకు ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్ప, వైద్యులు, హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ టిఐ ప్రాజెక్టు మేనేజర్ రమేష్, సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు : స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఎయిడ్స్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ దయాకర్, సబిహా సుల్తానా, సీహెచ్‌వో చంద్రవతి, ఎంపిహెచ్ఇఒ నాగేశ్వరయ్య, మునాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

నార్పల : నార్పల మండల కేంద్రంలో, బి.పప్పూరు గ్రామంలో వైద్యులు జగదీష్, ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు రవిశంకర్, సాదియా, సిహెచ్ఒ పుల్లయ్య, ఎంపిహెచ్ సుబ్రహ్మణ్యం, సూపర్‌వైజర్ అక్కులప్ప, శ్రీరాములు, ఎఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అనంతపురం : ఎస్ఎస్‌బిఎన్ కళాశాల ఎన్ఎస్‌ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో విద్యార్థులు నగరంలో ఎయిడ్స్ నిర్మూలన అవగాహన ర్యాల నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రాజు ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యూనిట్ వన్ విభాగాధిపతి డాక్టర్ నగరూరు రసూల్, రెండవ యూనిట్ పీవోవీ రమాదేవి, డాక్టర్ ఎన్.ఓబురెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కళ్యాణ్‌కుమార్ ఆధ్వర్యంలో పెద్దపప్పూరు మండల కేంద్రంలో ఎయిడ్స్ నిర్మూలన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓ యువతా మేలుకో..హెచ్ఐ గురించి తెలుసుకో, ఆరోగ్య సూత్రాలు పాటిద్దాం..హెచ్ఐవిని తరిమికొడదాం అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భారతి, హెల్త్ సూపర్‌వైజర్ చిన్నకంబయ్య, నాగరత్న హెల్త్ ప్రొవైడర్లు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

అనంతపురం : ఎయిడ్స్ మహమ్మారిని పారద్రోలడంలో ఫార్మ సిస్టల పాత్ర కీలకమని ఓటీపీఆర్ఐ డైరెక్టర్ ఆచార్య దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఓటీపీఆర్ఐ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోపీనాథ్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : ఎయిడ్స్ మహమ్మారిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని వైద్యులు శ్రీనివాసబాబు, అమర్నాథ్ సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

రాయదుర్గం : మాస్ ఎడ్యుకేషన్ సొసైటీ, ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటిసి విభాగం ఆధ్వర్యంలో ఎయిడ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. రోడ్లు భవనాలు శాఖ అతిథి గృహం వద్ద తహశీల్దార్ మారుతి, మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. వినాయక కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మాస్ ఎడ్యుకేషన్ సొసైటీ పీడీ ప్రవీణ్ కుమార్, ఎంఇఒ నాగమణి, ఐసిటిసి కౌన్సిలర్ కృష్ణమూర్తి, ల్యాబ్ టెక్నీషియన్ అల్తాఫ్ హుస్సేన్, వైసిపి నాయకులు శివ, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : పట్టణంలో ఆర్ఐడిఎస్ అధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నుండి టి.సర్కిల్ వరకు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, వైద్య సిబ్బంది మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రిడ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ మహేష్, డాక్టర్ మాధవి, కరణం చిక్కప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతపురం : ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, సామాజిక వైద్యశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ నీరజ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మెడికల్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు సాయి నగర్ మీదుగా తిరిగి మెడికల్ కళాశాల వరకు ర్యాలీ సాగింది. అనంతరం సెంట్రల్ హాల్లో మెడికోలకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. జ్ఞాపికలను అందజేశారు. డాక్టర్లు, మెడికోలు పాల్గొన్నారు.

In the court of the prl.Senior Civil Judge : Ananthapuramu
O.S. No:361/2018
Between:
corporation Bank, rep.by it's branch manager Anantapuram merged with union Bank of India ...Plaintiff
AND
1.N.Obilesu, 2.Y.Venkata Ramana ...defendents
Notice to defendents
To
1.N.Obilesu s/o Narasappa, age 45 years D.No. 15/365, Surya nagar, Anantapuramu Town.
2.Y.Venkata Ramana s/o Y Thimmappa aged 47 years gate keeper south central railway Zangalapalli Anantapuram rural mandal.
పై దావాలోని వాది బ్యాంకుకు రావాల్సిన బాకీ మొత్తము రాబట్టుకొనుటకై ప్రతివాదులపైన దావా దాఖలు చేసి యున్నారు. కావున మీరు 05-12-2022వ తేదీన ఉదయం 10-30 గంటలకు ఖుద్దున గానీ, లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి నందు హాజరై ఏమైన ఆక్షేపణలున్నచో తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానము చేయుదురు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
V.Thirupathi Naidu, Advocate
Anantapuramu Cell No.9949210776

విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

రాయదుర్గం రూరల్ : విద్యార్థులు ఓటు హక్కు నమోదుకై అవగాహన పెంచుకోవాలని తహశీల్దార్ మారుతి సూచించారు. కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, మైక్రోబయాలజీ విభాగాల ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవం, ఓటు నమోదుపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో ఉడేగోళం వరకు వెళ్లి మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రఘురాం మూర్తి, వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, వెంకటేష్ కిరణ్, ఫరీసా, బాబు, రాధాకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ గోవర్ధన్, పాల్గొన్నారు.

8న వ్యకాసం రాష్ట్ర మహాసభలు

ప్రజాశక్తి-పుట్లూరు

జంగారెడ్డిగూడెం కొత్త బస్టాండ్ వద్ద ఈనెల 8వ తేదీన జరగనున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. గురువారం మహాసభలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సూరి, మండల అధ్యక్షుడు టి.పెద్దయ్య, కార్యదర్శి బి.భాస్కరరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి విటి.రామాంజినేయులు, రామసుబ్బయ్య, వెంకటరమణ, వ్యవసాయ కార్మికులు ఓబుళయ్య, రంగయ్య, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు : జంగారెడ్డిగూడెం కొత్త బస్టాండ్ వద్ద ఈనెల 8న జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. గురువారం మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సూరి, జిల్లా కార్యవర్గ సభ్యులు టి.పెద్దయ్య, యల్లనూరు అధ్యక్షుడు కె.సూరి, మండల కార్యదర్శి పి.ఓబులేష్, సహాయ కార్యదర్శి మునేంద్ర, పుట్లూరు సిపిఎం మండల కార్యదర్శి విటి.రామాంజినేయులు, నాయకులు కె.రమేష్, కె.ముని, నాగార్జున, రంగయ్య, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పేకాట జూదరులు అరెస్ట్

కళ్యాణదుర్గం : బోరంపల్లి గ్రామ సమీపంలో పేకాట స్థావరాలపై గురువారం దాడులు నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు కళ్యాణదుర్గం రూరల్ ఎస్ఐ.సుధాకర్ తెలిపారు. నిందితుల నుంచి రూ.52,410 నగదు, మూడు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అ దాడుల్లో రూరల్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో విద్యార్థి మృతి

శింగనమల : విద్యుత్ షాక్‌తో ఇంటర్మీడియట్ విద్యార్థి మృతిచెందిన సంఘటన శింగనమల మండలం తరిమెల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. తరిమెల గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన నవీన్ (17) శింగనమల మండల కేంద్రంలోని కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. గురువారం తెల్లవారుజామున కాలనీలోని విద్యుత్ స్తంభాలకు హైవోల్టేజి వచ్చింది. దీంతో నవీన్ ఇంటికి కూడా విద్యుత్ సరఫరా అయింది. నవీన్ ఇంటి వద్ద ఇనుప తీగపై ఉన్న గోనె సంచిని తీసుకుంటుండగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. గమనించిన బంధువులు అతన్ని అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే అతను మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. భారతీయ భీమ్ సేన కమిటీ సభ్యులు అనంతపురం ఆస్పత్రికి వెళ్లి నవీన్ మతదేహాన్ని సందర్శించారు. తరిమెల జై భీమ్ నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ..విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే విద్యార్థి మృతిచెందాడని, ట్రాన్స్‌కో అధికారులు దీనికి బాధ్యత వహించాలన్నారు.

ఎమ్మెల్యే అనంతను కలిసిన వాలంటీర్లు

అనంతపురం : అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని ఆపదమిత్ర కమ్యూనిటీ వాలంటీర్లు గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న సచివాలయ వాలంటీర్లలో ఏడుగురు వాలంటీర్లు ఆపదమిత్ర కమ్యూనిటీ వాలంటీర్లుగా ఎంపికయ్యారు. వీరు తమ సచివాలయ పరిధిలో బాధ్యతలు నిర్వర్తిస్తూనే విపత్కర పరిస్థితులు, ప్రమాద సమయాల్లో కమ్యూనిటీ వాలంటీర్లుగా విధులు నిర్వహించనున్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 100 మందిని ఆదపమిత్ర కమ్యూనిటీ వాలంటీర్లుగా ఎంపిక చేయగా అందులో అనంతపురం నగరం నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. ఇటీవల వీరు శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఎమ్మెల్యే అనంతను కలిసిన వారిలో ఎంఎల్ఓ దామోదర్‌రెడ్డి, ఆపదమిత్ర కమ్యూనిటీ వాలంటీర్లు శైలజ, కుళ్లాయమ్మ, సుధ, కోమల, జాకబ్, కృపాకర్, గంగిరెడ్డి ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

నార్పల : వెంకటాంపల్లి కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో నడిమిదొడ్డి గ్రామం నందు ఆర్థిక అక్షరాస్యతపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంకు డిపాజిట్లు, సకాలంలో రుణాల చెల్లింపు, ప్రధానమంత్రి జన్‌ధన్ బీమా యోజన, నగదు రహిత లావాదేవీలు, రూపే కార్డు వినియోగం, హౌసింగ్ లోన్, బంగారుపై రుణాలు, జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలపై అవగాహన కల్పించారు. కెవెస్ రూరల్ మీడియా కళా సంస్థ మురళీ, శశి, బ్రహ్మయ్య, లక్ష్మయ్య ఆధ్వర్యంలో కళాజాతా ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ సుధీర్ కుమార్, బ్యాంకు మిత్ర రాము, రైతులు పాల్గొన్నారు.

5న గర్జనకు తరలిరండి

అనంతపురం : కర్నూలులో ఈ నెల 5వ తేది నిర్వహించే సీమ గర్జనకు తరలిరావాలని వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రాజధానులకు మద్దతుగా సీమ గర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేధావులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు ప్రమాణ స్వీకారోత్సవం

రాయదుర్గం రూరల్ : రాయదుర్గం మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం ఉదయం 10 గంటలకు చేయనున్నట్లు కార్యదర్శి సునీత తెలిపారు. మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా భోజరాజు నాయక్, వైస్ ఛైర్మన్‌గా ఎం.శ్రీనివాసులు తోపాటు మరో 20 మందితో కూడిన కమిటీ ఏర్పాటు కానున్నట్లు ఆమె తెలిపారు. మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రాయదుర్గం మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి కార్యకర్తలు ఈ కార్యక్రమానికి తరలిరావాలని నాయకులు బోర్‌వెల్ నాగిరెడ్డి పిలుపునిచ్చారు.

డ్రిప్ పరికరాల పరిశీలన

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని పల్లేపల్లి, రాయంపల్లి, ఆయతపల్లి గ్రామాల్లో రైతులు పొలాల్లో ఏర్పాటు చేసిన డ్రిప్ పరికరాల పనితీరును ఎపిఎంఐపి పీడీ ఫిరోజ్‌ఖాన్ గురువారం పరిశీలించారు. ట్రెంచ్ ఓపెన్ చేసిన, డ్రిప్ పరికరాలు బిగించిన రైతుల పొలాలను చూశారు. హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఆఫీసర్ దస్తగిరి, ఎంఐఎఒ లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయం తనిఖీ

బుక్కరాయసముద్రం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయాన్ని ట్రెయినీ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ గురువారం తనిఖీ చేశారు. రికార్డ్సును పరిశీలించారు. మండల పరిషత్ విధులు, అధికారాలు, ఆర్థిక వనరులు, గ్రామ పంచాయతీ విధులు, బాధ్యతలు, అధికారాలు, గ్రామ పంచాయతీ విధులు, పారిశుధ్యం, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, పంచాయతీ కార్యదర్శి ఉద్యోగ బాధ్యతలు తదితర అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గాంధీ నగర్‌లోని గ్రామ సచివాలయం-4ను ఆయన పరిశీలించారు. సచివాలయంలో ప్రజలకు అందిస్తున్న పథకాల పై ఆరా తీశారు. జగనన్న లేఅవుట్, నిర్మాణంలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో శ్రీనివాసులు, ఎంపీడీవో తేజోష్ణ, ఎంఇఒ గురుప్రసాద్, ఈవోఆర్డీ దామోదరమ్మ, ఏఈపీఆర్ వెంకటశేషయ్య, ఎపిఒ శ్రీదేవి పాల్గొన్నారు.

విద్యార్థులకు మంకీ క్యాప్‌లు పంపిణీ

ఉరవకొండ : స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్సీ శివరామిరెడ్డి అభిమాని నిజాం మంకీ క్యాప్‌లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే పాఠశాలలో తన కుమారుడు చదువుకుంటున్నాడని తెలిపారు. ప్రిన్సిపల్ మురళీధర్ సూచనల మేరకు దాదాపు 200 మంది విద్యార్థులకు మంకీ క్యాప్‌లు పంపిణీ చేసినట్లు తెలిపారు. చలికాలంలో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్న ఉద్దేశంతో తన కష్టార్జితంలో కొంత మొత్తాన్ని వెచ్చించి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శంభుపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, వైసిపి నాయకులు గౌస్, వెంకటేసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులను నాణ్యతగా చేపట్టాలి

ఉరవకొండ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పనులను నాణ్యతగా చేపట్టాలని విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వి.కొత్తకోట గ్రామంలో నాడు-నేడు పనులను జెడ్పిటిసి హనుమంతు, ఎంపీడీవో శ్రీనివాసులుతో కలిసి ఆమె పరిశీలించారు. తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీచేసి నిబంధనల ప్రకారం మెనూ పాటించాలన్నారు. గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లు సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. మండల కన్వీనర్ బసన్న, ఎంపీటీసీ తిమ్మరాజు, సెక్రటరీ మహబూబ్ బాషా, వైసిపి నాయకులు మాధవరెడ్డి, హనుమంతు, రాఘవేంద్ర, కుల్లాయిస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో అభివృద్ధి పనుల పరిశీలన

పుట్లూరు : పుట్లూరు మండలం ఎ.కొండాపురం గ్రామం ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు అభివృద్ధి పనులను ఎంపీడీవో యోగానందరెడ్డి గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన అరకటివేముల గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. రికార్డులను తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న సచివాలయం, ఆర్‌బికె, హెల్త్ క్లినిక్ భవనాలను పరిశీలించారు. ఈనెల 15వ తేదీ లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.